ఏబ్ లింకన్

మరియు మురికి పంది





ఏబ్ లింకన్

మరియు మురికి పంది



యువ ఏబ్ లింకస్ కాస్త హడావిడిగా వున్నాడు.
తన సమయాన్ని చాలా వరకు ప్రతిరోజు పొలంలో లేదా
ఆ తర్వాత ఇతర పనులకు ఉపయోగించేవాడు.
కానీ ఈ రోజు వేరే కార్యం చేయవలసిన సమయం ఒచ్చింది.
నేడు ముఖ్యమైన ఉపన్యాసం ఇవ్వడానికి
ఊరికి వెళ్తున్నాడు.





ఏబ్ కు ఉపన్యాసములు చేయడం ఇష్టం.

అతను చాలా తక్కువ సమయం పాఠశాలకు వెళ్ళాడు,

బహుశా ఒక సంవత్సరం కంటే తక్కువే.

కాని అతనికి చాలా కథలు తెలుసును.

"నేను తెలుసుకోవాలనుకునే విషయాలన్నీ పుస్తకాల్లో ఉన్నాయి"

అన్నాడు.

" నేను చదవని పుస్తకాన్ని నాకు ఇచ్చిన

వారే నా ప్రాణ స్నేహితులు "

ఏబ్ పెద్ద పదాలను నెర్చుకునేందుకు ఇస్టపడేవాడు.

వాటితో అవసరము లెకముందే

శీతాకాలంలో ఒక ఉడుత వాల్ నట్స్ సేకరించినట్లు

పెద్ద పదాలను నెర్చుకొని మెదడులో దాచుకునేవాడు.





ఏబ్ తనకొత్త సూట్ మరియు దుస్తులు ధరించాడు
మరియు తన మందపాటి జుట్టును దువ్వుకున్నాడు.
తర్వాత నిటారుగా నిలబడ్డాడు.
ఆరు అడుగుల నాలుగంగుళాల పొడవున్నాడు.
జనంలో కూడా ఆయనను వెంటనే గుర్తుపట్టవచ్చును.
ఏబ్ తండ్రి అతన్ని “నిటారుగా పది అడుగుల కంచె మీద
నిలబడినట్టు తాటి చెట్టు వలె ఉంటావు”
అని వెక్కిరించేవారు.

ఏబ్ తన కొత్త సూట్ ను సవరించుకున్నాడు.
అది తన మొదటి సొంత సూట్.
సాధారణంగా తను ఇంట్లో నేసిన చొక్కా మరియు
జింకతోలు లాగూ ధరిస్తాడు,
ఆ లాగూ చిన్నగా ఉండి,
తన చీలమండము వరుకు కుడా
ఉండనంత పొట్టిగా ఉండేవి.

అతను ఈ దుస్తులు కొనటానికి

వందకు పైగా చక్క ముక్కలను కంచెల కొసం కొట్టాడు.

చుట్టుపక్క ప్రదేశాలలో ఏబ్ వలే చెక్కలు

కొట్టేవారు ఎవరూ లేరు.

చెక్కలు కొట్టడం కోసం,

గొడ్డలిని ఎంత పైకి లెపాలి మరియు ఎంత బలమును

ఉపయోగించాలి, మరియు సరియైన క్షనములో బలమును

ఎప్పుడు చక్క పైన దింపడం ఏబ్ కు తేలికైన పని.


ఏబ్ చాలా కొరముట్లు నేర్పుగా ఉపయోగించేవాడు.

అతనికి సుత్తి, రంపము ఉపయోగించడం మరియు


ఎండుకసువును కోయడం తెలుసు.

అతను ఒక జింక చర్మాన్నిచీల్చగలడు మరియు పంది


మాంసమును నెలలకు సరిపడె విధముగా కోయగలడు.



కాని పట్నానికి బయలుదేరాక,
అవేవి తన ఆలొచనలలో లేవు,
కేవలం తన ఉపన్యాసం గురించే ఆలోచన ఉంది.



ఏబ్ పెద్ద పెద్ద అడుగులు దారిని
త్వరగా మూసేసాయి.
ఐదు లెదా పది మైళ్ళు అతనికి
విహారం వలె అనిపించాయి.
ఆయన ఇండియానాలో నివసించినప్పుడు
బడికి ఒక వైపు దూరం
తొమ్మిది మైళ్ళు నడిచేవాడు.
ఒకసారి ఒక లాయర్ ప్రసంగం
వినడం కోసం కుతూహలంతో
ఏబ్ ముప్పైనాలుగు మైళ్ళు నడిచి వెళ్ళాడు.
ఏబ్ తన నేటి ప్రసంగం గురించి కూడా
శ్రోతలు కుతుహలంతో వేచి చూస్తుంటారని
ఆశించాడు.



ఒక కొండపై నుండి ఏబ్ క్రిందికి వచ్చిన వెంటనే

అతను ఒక బురదలో దొర్లుతున్న పందిని చూశడు

ఆ పంది మూలుగుతూ గుర్రుగుర్రుమంటుండెను.

మొదట ఏబ్ ఆ పంది ఆడుకుంటూ

ఉంది అని భావించెను.

"నీవు చక్కగ ఆడుకుంటూ ఉన్నావు"

అన్నాడు.

కానీ తర్వాత జాగ్రత్తగా చూశాడు.

ఆ పంది బైట పడటం కోసం ప్రయత్నిస్తోందని అర్థమైంది.

"ఈ బురదలో నువ్వు ఇరుక్కున్నావు

అనుకుంటాను"

అన్నాడు ఏబ్.

పంది కేవలం కదులుతూ - మూలుగుతూ ఉన్నింది.



ఎబి ఏ జంతువుల క్షోభ చూడలేడు.

ఎనిమిదేళ్ళ వయసు ఉన్నప్పుడు

తన గది బైట ఉన్న ఒక సీమకోడిని కాల్చి చంపాడు.

కానీ ఆ మృత పక్షిని చూసి

తన మనసులో ఇబ్బందిగా అనిపించింది.


ఆ రోజు తర్వాత


జంతువులను వేటాడటం మానేశాడు.

జంతువులతో ఎవరైనా

క్రూరంగా ఉంటే వారిని వెంటనే ఆపేవాడు,

ఎవరైనా ఒక చీమ మీద కాలు పెట్టినా కూడా.





అంటే ఆ పందికి ఎవరూ హాని తలపెట్టలేదు
మరియు దాని ప్రాణానికి ఎటువంటి
అపాయమూ లేదు.

అది కేవలం దెబ్బలతో ఒంటరిగా ఉన్నట్టు
ఏబ్ కు అనిపించింది.

"నన్ను క్షమించు పిల్ల పంది," అన్నాడు ఏబ్.

"ఐనా నేను నిన్ను కాపాడే పరిస్థితి లో ఇప్పుడు
లేను.

నేను ఇప్పుడు కొత్త దుస్తులు ధరించాను,
మరియు ఇంకొక గంట లోపు నేను ప్రసంగం
ఇవ్వాల్సి ఉంది.”



ఏబ్ మట్టి గుంట నుండి పక్కకు
తప్పుకొని బయలుదేరాడు.
ఆ పంది ని మనసులో నుంచి
తీసేయడానికి ప్రయత్నించాడు.
తన ప్రసంగం మీదనే ద్రుష్టి పెట్టాడు.
తన ప్రసంగం వినటానికి రాబోతున్న ప్రజల
పైన ఆలోచనలు వెళ్ళాయి.

"ఆ ప్రసంగం గురించి మాత్రమే ఆలోచించు"
అని తనకి తాను చెప్పుకున్నాడు.
కాని అది ఏ మాత్రము పని చేయలేదు.
తన ఆలోచనలు ఆ చిన్న పంది గురించే ఉన్నాయి.





చివరకు ఏబ్ తన దారిలో ఆగిపోయాడు.

ఒక పంది మనిషి కాకపోవచ్చు,

కాని దానికి కూడా సహాయం అవసరమే

అని ఏబ్ గుర్తించాడు.

ఆ మట్టి గుంట వద్దకు వచ్చాడు.

పంది ఇంకా అక్కడే ఉండెను.



"కంగారు పడకు," అన్నాడు ఏబ్.

"నిన్ను పెకిలించి బయటకు తీస్తాను."

ఏబ్ ఒక కసరత్తు పోటీదారుడు.

ప్రపంచం లో ఎక్కడా చూడని విజేత గా

అతన్ని స్నేహితులు గుర్తించేవారు.

కాని ఆ విషయం పందికి తెలియక

అతనితో కసరత్తు చేసింది.

ఏబ్ కేవలం దానికి సహాయం చేయదలిచాడని

గుర్తించలేకపోయింది.



బురద లో నుండి పందిని బైటకు

తీసేసరికి

వారిరువురు బురదలో తడిసి

ముద్దయ్యారు.

ఏబ్ తన సూట్ వైపు చూశాడు


తల విదిలించుకున్నాడు

కాని ఇంటికి వెళ్ళి దుస్తులు మార్చుకునేంత

సమయము లేదు.

పైగ తన దగ్గర వేసుకోవడానికి వేరే

మంచి దుస్తులు కూడా లేవు.




ఏబ్ నగరానికి వెళ్ళినప్పటికి,
ఒక చిన్న గుంపును చూశాడు.
పూర్వం ఒక చెట్టు మొద్దు పై నిలబడి
లేదా ఒక కంచె వద్ద నిలబడి
వేరే రైతులతో మాట్లాడటం ఆనందం కలిగించేది.
కాని ఇది స్నేహితులతో మాట్లాడటం కన్నా
ఇంకా పెద్ద విషయం.

ఏబ్ యొక్క శ్రోతలు తన మాటలలో
వారి భవిష్యత్తు యొక్క కలలను
వినడం కోసం వచ్చారు.
వారు మాటల్లో చెప్పలేకపోతున్న వారి
ఆలోచనలు మరియు భావాలు
ఏబ్ మాటల్లో వివరిస్తాడని ఆశించారు.




ఏబ్ ప్రసంగం నది గురించి మరియు
నది వారి జీవితాలలో ఎంత ముఖ్యమైనదో అన్న
విషయం గురించి.
నది నీటిని ప్రసాదిస్తుంది అంతే కాక
వారి వ్యవసాయము మరియు ఖాధ్యానాలు
కోసము కూడా ఎంతో ఉపయోగము.

అంతే కాదు, నది వస్తువుల ఎగుమతి
మరియు దిగుమతి కొరకు మంచి ఆధారం.
దేశము ప్రగతి పథం లో సాగుతోంది
అని ఏబ్ తెలిపెను.
వారు నది లో ప్రయాణం క్షేమంగా ఉండేలా శ్రమించాలి
అని తెలిపారు.
అది రాబోయే కాలం లో అందరికీ ఉపయోగకరం.
అని ఏబ్ వివరించాడు.



ఏబ్ మాట్లాడినప్పుడు,
గట్టిగా అరవడం,
ప్రజలను భయభ్రాంతులను
చేయడం వంటివి చేయలేదు.
సరళమైన భాషలో ఒక్కొక్కటిగా
అన్నీ నిజాలు చెప్పి
ఆ తర్వాత ఆ వాస్తవాలనుజోడించి
ఒక విషయం తెలియజేసేవాడు.

అతని చేతులు మాటల ప్రవాహంతో
పాటు చొక్క జేబు లో నుంచి లోపలకు
బయటకు కదిలేవి.
ఏబ్ తనకు అర్థం కాని విధంగా ఎవరైనా
మాట్లాడితే నచ్చేది కాదు.
కనుక ప్రేక్షకులకు అర్థమయ్యేవిధంగా
సరళ భాషను ఎంచుకున్నాడు.



మట్టి ఇంకా తన దుస్తుల మీద అంటిపెట్టుకొని ఉంది,

కానీ ఎవరూ దానిపై దృష్టి పెట్టడం లేదు .

ప్రజలు అతని దుస్తులపై కాకుండా,

కేవలం అతని ప్రసంగం మీదనే ధ్యాస ఉంచారు.

ఏబ్ మాటలు వింటూ జనం తల ఊపారు,

మరియు ప్రసంగం ముగిసాక చప్పట్లు కొట్టారు.

ఆయన ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

అంతెందుకు, ఆ పంది కి కూడా నచ్చినట్లుగా ఉంది.



ఈ పుస్తకం అబ్రహాం లింకస్ కు సంబంధించిన ప్రాచుర్యం పొందిన కథ ఆధారంగా ఉంది. వారి జీవితంలో ముఖ్యమైన సంఘటనల క్రమాన్ని క్రింద రాసారు:

1809	లింకస్ కెటకీలో హాగెన్విల్లేలో జన్మించాడు .
1816	లింకస్ ఇండియానా దేశానికి వచ్చాడు.
1817	తల్లి కన్నుమూత, సారా బుష్టాన్సస్ తో తండ్రి రెండో పెళ్లి
1818	అతనికుటుంబం ఇల్లినా వచ్చింది.
1834	లింకస్ రాష్ట్ర శాసనసభకు ఎంపిక. ధర్మశాస్త్రం చదవడం ప్రారంభించారు
1837	లింకస్ రాజధాని స్ప్రింగ్ఫీల్డ్ కు వచ్చారు.
1842	మేరీ టాడ్ తోఅతని వివాహం, తర్వాత నలుగురు కలిగారు.
1846	యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ ఎన్నికైనది.
1858	యూ.ఎస్. సెనేట్ యొక్క లియా ఎన్నికల్లో పోటీ చేసి స్టెఫాస్ డగ్లస్ చేతిలో ఓడిపోయారు.
1860	లింకస్ యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
1861	అంతర్యుద్ధం ఆరంభం
1863	బానిసత్వం ముగింపు ప్రకటన, గెట్టిస్బర్గ్ ప్రసంగం, దేశ సమగ్రతను కాపాడమని పిలుపు.
1864	లింకస్ రెండవసారి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు .
1865	అంతర్యుద్ధం ఏప్రిల్ 9 న ముగిసింది . ఐదు రోజుల తర్వాత ఏప్రిల్ 14 న ఫోర్డ్ థియేటర్ వద్ద లింకస్ హత్య.